quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 207 | శనివారం, ఏప్రిల్ 20 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# ముగిసిన తొలి విడత పోలింగ్

- చిన్నచిన్న ఘర్షణలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- 102 లోక్‌సభ స్థానాలలో పోలింగ్
- 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదు
- ఓటేసిన హీరోలు, రాజకీయనేతలు, ప్రముఖులు
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్
- మణిపూర్ పోలింగ్‌లో ఊహించని సంఘటన
- పోలింగ్ బూత్ వద్ద దుండగులు తుపాకులతో కాల్పులు
- ప్రాణ భయంతో పరుగులు తీసిన ఓటర్లు
- నాగాలాండ్‌లో ఆరు జిల్లాలో జీరో పోలింగ్





**న్యూఢిల్లీ,ఏప్రిల్19క్విక్ టుడే :** దేశవ్యాప్తంగా తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 102 లోక్ సభ స్థానాలకు గాను నిర్వహించిన తొలి దశ పోలింగ్ సాయంత్ర 6 గంటలకు ముగిసింది. 21 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఎన్నికలు నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పశ్చిమబెంగాల్ లో అత్యధికంగా 77.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. బీహార్ లో అత్యల్పంగా 46.32 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈ తొలి విడతలో గతంలో కంటే ఎక్కువగానే పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల్లో 8 మంది మంత్రులు, 2 మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. మొత్తం 1625 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1625 మందిలో 1491 మంది పురుషులుండగా..134 మంది మహిళలున్నారు. ఇక ఓటర్లలో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్లమంది మహిళలు ఉండగా.. 11,371 మంది ట్రాన్స్ జెండర్లున్నట్లు ఈసీ వివరించింది. వీరిలో 35.67 లక్షలమంది ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 14.14 లక్షల మంది 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నారని, 13.89 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని.. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ కై ఈసీ 87 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 18 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుండగా.. సమస్యాత్మకమైన ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ పూర్తికానుంది. ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

మిగతా 4లో...

## ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం - రేవంత్



**మహబూబాబాద్,ఏప్రిల్19క్విక్ టుడే :** ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు.ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు

మిగతా 4లో...

## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

- భారీ వర్షానికి దుబాయ్ అతలాకుతలం - ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం
- వర్షపునీటితో నిండిపోయిన రహదారులు - నాలుగు రోజులు గడుస్తున్నా దయనీయ పరిస్థితులు



**దుబాయ్,ఏప్రిల్19క్విక్ టుడే :** గత మంగళవారం కురిసిన భారీ వర్షానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అతలాకుతలం అయింది. ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం కురిసింది. ఏడాదిన్నర వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసి దుబాయ్‌ను దడదడలాడించింది. పలుచోట్ల రోడ్లు, ఇళ్లు

మిగతా 4లో...

## గత ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



**అమ్రోహా,ఏప్రిల్19క్విక్ టుడే :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. గత ఎలక్షన్లలో ప్రజలు వారిని తిరస్కరించినా.. వారు మళ్లీ తమకు ఓటు వేయాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ ఆయన అన్నారు. యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి.. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ,

మిగతా 4లో...

## ఎన్నికల ప్రచారం కోసం కెసిఆర్ బస్సుయాత్ర

- 22నుంచి మే 10 వరకు రాష్ట్రంలో ప్రచారం
- ఇసికి నివేదించిన బిఆర్ఎస్ ప్రతినిధి



**హైదరాబాద్,ఏప్రిల్19 క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిం చనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు.యాత్ర కు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా

మిగతా 4లో...

## తెలంగాణలో భారీగా నామినేషన్లు

- ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల దాఖలు

**హైదరాబాద్,ఏప్రిల్19క్విక్ టుడే :** తెలంగాణలో నామినేషన్ దాఖలు పక్రియ ఊపందుకుంది. వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. భారీ ర్యాలీలతో హోరెత్తించారు. కరీంనగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నిజామబాద్‌లో ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేశారు.

మిగతా 4లో...

## నేత కార్మికులకు ఊరట



- రూ.50 కోట్ల బకాయిలు విడుదలకు ప్రభుత్వం ఆదేశం
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 4లో

## త్వరలోనే రుణమాఫీ చేస్తాం

**రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదు - సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులే.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,ఏప్రిల్19క్విక్ టుడే :** రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు

మిగతా 4లో...

## 22న మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్

**మేడ్చల్ కలెక్టరేట్ కు హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :**
ఈ నెల 22వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ భవనంలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భాంగా నిర్వహించే భారీ బహిరంగ సభ స్థలాన్ని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ముజ్జియుద్దీన్, తూముకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతయిపల్లి లో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కిషన్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయం

**హైకోర్టు, సుప్రీం కోర్టు బీజేపీ లీగల్ సెల్ న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి**



**ఉప్పల్, ఏప్రిల్ 19, క్విట్ టుడే :** సికింద్రాబాద్ నియోజక వర్గ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తీరు తారు అని కిషన్ రెడ్డి కి హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి కితాబు ఇచ్చారు. శు క్రవారం రోజు కిషన్ రెడ్డి నామినేషన్ వేసిన సందర్భం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ముగిసిన తరువాత ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ ములుగు జిల్లా లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి ల తో కలిసి శంఖు స్థాపన చేయాలని కోరారు. ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండలం కేంద్రం లో గిరిజన ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ కి అనుబంధంగా జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, వాజేడు వెంకటా పురం కి కేంద్ర ప్రభుత్వం తరుపున ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నీ పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు.

## ఎన్నికల పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ కు స్వాగతం

**నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరి చందన**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 19.( క్విక్ టుడే ) :** లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన తన చాంబర్లో పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గురువారం ప్రారంభమైన లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, వివిధ రకాల ఫారాలు, డిపాజిట్ , తదిత అంశాలపై చర్చించారు. అంతకుముందు రిటర్నింగ్ అధికారి చాంబర్లో ఎన్నికల పరిశీలకులు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ ,డిప్యూటీఆర్ఓ నటరాజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మితో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. అంతేకాక వివిధ రకాల ఫారాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ ఉన్నారు.

## 2వ రోజు 4 నామినేషన్లు దాఖలు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 19. (క్విక్ టుడే) :** లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం నల్గొండ పార్లమెంటు నియోజకవర్గానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, ధర్మ సమాజ్ పార్టీ తరఫున తలారి రాంబాబు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) పార్టీ తరఫున వసుకుల మట్టయ్య ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా, కిన్నెర యాదయ్య, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**- వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడు**
**- రూ. 16.24 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం**






**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 19.(క్విక్ టుడే) :**
వరుస దొంగతనాలకు పాల్పడుతున్న, అంతర్ రాష్ట్ర నేరస్థుని అరెస్టు చేసినట్లు, అతను వద్దనుండి సుమారు 16 లక్షల 24 వేల విలువగల 20 తూలాల 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు వెల్లడించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరస్థుడు దేవరకొండ రాంబాబు. తండ్రి రామదాసు. వయసు 55 సంవత్సరాలు. కులము నాయుడు, వృత్తి పూల వ్యాపారం. నివాసం బొంబాయి కాలనీ విజయవాడకు చెందిన వ్యక్తిగా వివరించారు. ఈనెల 10న మిర్యాలగూడ వన్ టౌన్ పరిధిలో గల మౌర చంద్రశేఖర్ తండ్రి అయోధ్య. తాము ఊరికి వెళ్ళిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 50000 దొంగి లించినారని ఫిర్యాదు చేశారు. నేర పరిశోధనలో భాగంగా జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు ప్రత్యేక నిగా పెట్టి శుక్రవారం ఉదయం 7:30 ప్రాంతంలో ఎస్సై ఎం రవికుమార్ ఈదుల గూడ చౌరస్తా వద్ద తనిఖీ చేస్తుండగా నేరస్తుడు అనుమానాస్పదముగా కనిపించడంతో, విచారించగా మౌర చంద్రశేఖర్ ఇంట్లో చేసిన దొంగతనంతో పాటు, అనేక నేరాలను ఒప్పుకున్నాడని వివరించారు.

1) జనవరి 30. న మిర్యాలగూడ లోని కృష్ణ కాలనీలో జరిగిన దొంగతనము. మిర్యాలగూడ
2) ఫిబ్రవరి 9. (అర్ధరాత్రి). గుడివాడలోని సత్యనారాయణ పురం సాయిరామ్ అపార్ట్మెంట్స్ లో జరిగిన దొంగతనము గుడివాడ పోలీస్ స్టేషన్. క్రీష్ణా జిల్లా.
3) ఫిబ్రవరి 18.న బాపులపాడు ఢ లో ఒక తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనము . హనుమాన్ జంక్షన్ క్రిష్ణా జిల్లా.
4) ఫిబ్రవరి26. న తుంగపహాడ్ గ్రా. మిర్యాలగూడ రూరల్ గల తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం. మిర్యాలగూడ-పోలీస్ స్టేషన్
5) మార్చి 26.న కల్వకుతి విద్యానగర్లో తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం.
6) మార్చి 29న మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం - మిర్యాలగూడ- టౌన్ పీఎస్
7) ఈనెల 9,10 తేదీలలో విద్యానగర్ కాలనీ, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు. తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నట్లు వివరించారు.

నేరస్తుడు గతములో రెండు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో దొంగతనము చేసి, జైల్ జీవతము గడిపి యున్నాడని తెలిపారు. చివరగా గుంటూరు వారు అతను చేసిన దొంగతనాలకు గాను పట్టుబడి చేసి జైలుకు పంపగా, ఒక సంవత్సరము పాటు గుంటూరు జైల్ లో గడిపి జనవరి 2024 చివరి వారములో బయటకు వచ్చినాడు అని వివరించారు. మరలా తన అవసరాల నిమిత్తం దొంగతనాలు చేయుట మొదలు పెట్టగా శుక్రవారం పట్టుబడి చేసి అరెస్ట్ చేయడం జరిగిందిఅన్నారు .

**ప్రత్యేక బృందాలు ఏర్పాటు : జిల్లా ఎస్పిచందన దీప్తి**

జిల్లాలో దొంగలను పట్టుకునటకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ చందన దీప్తి తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో, షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని అన్నారు. జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన జైల్ రీలిజింగ్ మానిట రీ సిస్టమ్ ద్వారా ప్రతీ నేరస్తుని కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.ఎవరైన అనుమానిత వ్యక్తులు తమ పరిసరా లలో కనిపిస్తే డయల్ 100 గానీ సంబంధిత పోలీసు స్టేషన్ పిర్యాదు ఇవ్వగలరు అన్నారు. ఈ కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ జి సుధాకర్, యస్. ఐ-ఎమ్ . రవి కుమార్ ,ఫింగర్ ప్రింట్స్ ఏ ఎస్ ఐ -శివ, కానిస్టేబుళ్లు ఎస్ . వెంకటేశ్వర్లు, ఎన్ . శ్రీను, పి . నాగరాజు, ఐ టీ కోర్ మధు, లను జిల్లా ఎస్పి చందన దీప్తి అభినందించినారు .

# బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి భారీగా చేరికలు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 19. (క్విక్ టుడే) :**
నల్లగొండ పట్టణం మర్రిగూడ కి, తిప్పర్తి మండలం ఇండ్లూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నల్లబోతు రమేష్ నేతృత్వంలో మండలంలోని మామిడాల, సర్వారం, ఇండ్లూర్ గ్రామాల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ ,పార్టీలకు చెందిన సుమారు 200 మంది నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ - పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ ప్రభారీ - చాడ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షత్ రెడ్డి సమక్షంలో జిల్లా బీజేపీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బిజెపి పార్టీలో చేరుతున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్రంలో మరొకసారి బిజెపి సర్కార్ రావడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాతా ఈ దెబ్బతో మూసుకో బోతుంది.. నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడానికి సమసిద్ధమై బీజేపీ పార్టీలోకి చేరుతున్నం దుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేశారు. బీఆర్ఎస్ ను బొంద పెట్టారు.కాంగ్రెస్ ను కూడా బొంద పెడుతారు.రాష్ట్రంలో దొంగ హామీలతో అధికారంలోకి వచ్చారు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు వేసి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.. పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ దేశ బాగుండాలంటే మూడవసారి కూడా నరేంద్ర మోడీ అధికారంలోకి రావాలని దేశ వ్యాప్తంగా చూస్తుంది. 400 సీట్లు రావడం ఖాయం అందులో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానాంపూడి సైది రెడ్డి కూడా ఉంటాడు. దేశ ప్రజలు మోడీ పై నమ్మకంతో ఉన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి,పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా మీడియా కన్వీనర్ గడ్డం మహేష్ జిల్లా అధికార ప్రతినిధి బీపాంగి జగ్జీవన్, పెరిక ముని కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్ మాజీ మండల అధ్యక్షుడు గుండా వినయ్ మండల ప్రధాన కార్యదర్శి గంటగంపు మధు, బీపంగి చంటి, వినయ్, రామకృష్ణ అనుముల దేవి,యువ మోర్చ జిల్లా కార్యదర్శి శాంతి స్వరూప్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల

**- మణుగూరులో ప్రతిరోజు 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**
**- ఇళ్ల నుండి బయటికి వచ్చేందుకు జంకుతున్న ప్రజలు**
**- శీతల పానీయాలకు పెరుగుతున్న గిరాకీ**





**పినపాక, ఏప్రిల్ 19, క్విక్ టు డే న్యూస్ :** మే నెల రాకముందే ఏప్రిల్ నెలలోనే భానుడి ప్రతాపానికి ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కొని ఇళ్లలోనే తలదాచుకుంటున్నారు. బయటికి రావాలంటేనే జంకుతున్నారు.మణుగూరు అంబేద్కర్ సెంటర్, పూల మార్కెట్ సెంటర్ లలో జనాలతో కలకలలాడుతూ రద్దీగా ఉండే ప్రాంతా లు జనాలు లేక నిర్మానుష్యం కనిపిస్తోంది. మణుగూరు సింగరేణి బొగ్గు బావుల ప్రాంతమైనటువంటి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం తీవ్రమైన ఎండలు వడగాల్పులతో పదుల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారంటే మణుగూరు మండలం లోఉష్ణోగ్రతల తీవ్రత ఎంతగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. వేసవి కలం వస్తున్నదంటే చుట్టూరా అడవి, ఆకులు చెట్లు కాలుతున్నటు వంటి వేడి, పక్కనే సింగరేణి బొగ్గు నిప్పు రవ్వల వేడి, ఎండ వేడి, కింద భూమి వేడి ఇలా నాలుగు వైపుల నుండి వడ గాలులు వీస్తున్నాయి. ఈ సందర్భంగా వయసు పరిమితి లేకుండా యువకుల నుండి వృద్ధుల వరకు ఎండవేడి కి తట్టుకోలేక చిన్నన చిన్న ఆరోగ్య సమస్యల వల్ల వడదెబ్బ తగిలి ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారు. భీకరమైన ఎండలు వడగాలులు వీస్తుండడంతో ప్రజలు బయట నిలిచిన పరిస్థితి లేదు. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 6:00 వరకు ఎండ వేడి మీతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు 45 డిగ్రీల ఉష్ణోగ్రత లు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నపిల్లలు రోజువారి పని చేసే కూలీలు బయటికి వెళ్లలేని పరిస్థితి. పాఠశాలల్లో ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా విద్యార్థిని విద్యార్థులు చిన్నపిల్లలు తప్పకుండా వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతుంది క్రమంలో తల్లిదండ్రులు పిల్లలపై ఆరోగ్య సమస్యలు ఏమైనా తలెత్తుతాయోమోనని ఆందోళన చెందుతున్నారు. సింగరేణి కార్మికులు, ప్రైవేట్ కంపెనీల కార్మికులు రోజువారి విధులకు హాజరు కావాలంటే ఒకింత భయపెడుతున్నారు. సింగరేణి కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాలు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలు. సింగరేణి యాజమాన్యం రోజుకు రెండు షిఫ్టులు, తెల్లవారుజాము నుండి 11 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి అర్ధరాత్రి వరకు కార్మికులతో విధులు నిర్వహించుకునే విధంగా సమయాలను కుదించాలని పలువురు కోరుకుంటున్నారు. మణుగూరు డివిజన్లో రోజురోజుకు ముఖ్యంగా ఏప్రిల్ నెలలోనే తీవ్ర ఎండలు కాస్తుండడంతో రోడ్డుపక్క శీతల పానీయాల గిరాకీ అధికంగా పెరుగుతోంది.

**వైద్యుల సూచన..** ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, పనులు ముగించుకోవాలని మిట్ట మధ్యాహ్నం సాయంత్రం ఐదు లోపు ఇంటిలో నుండి ఎవరు బయటకు రావద్దని సూచించారు. ఎండ వేడిమికి వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎండాకాలంలో చల్లటి నీరు చల్లటి కూల్ డ్రింకులు తీసుకోకుండా మామూలు మంచినీరు మజ్జిగ కొబ్బ రినీరు నిమ్మరసం ఎక్కువగా తీసుకుంటూ ఇంటి వద్దనే ఉండా లని కోరారు. తప్పని పరిస్థితిలో బయటికి వెళ్లాల్సి వచ్చి ఉంటే, ఇంటికి తిరిగి వచ్చినప్పుడు చల్లటి నీరు కూల్ డ్రింక్స్ అరగంట వరకు తీసుకోకూడదని పేర్కొన్నారు. ప్రజలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# రైతాంగ సమస్యలపై స్పష్టత లేని పార్టీలు !

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలో కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫలం అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

# ఇండియా కూటమి బలం ప్రదర్శించేనా ?

## తొలిదశలో మంచి ప్రభావం చూపేనా





**న్యూఢిల్లీ,ఏప్రిల్19:** ఇండియా కూటమి ఈసారి బలం ప్రదృస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి. జమిలి ఈ నినాదంతో నేఎన్నికలకు వెళ్లడానికి తొలుత బిజెపి పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రాంతీయ పార్టీల నేతలు బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదిపారు. ఇండియా కూటమిగా ఏర్పడారు. అయినా తాజా పరిణామాలను గమనిస్తే వారు కూడా ఏమంత బలంగా లేరని తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామను కున్నా కాంగ్రెస్‌కు పెద్దగా అండ దొరక డం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అన్న నినాదంతో అనేక పార్టీలు వెనకంజ వేస్తున్నాయి. అందుకే రాహుల్ కూడా మోడీ వ్యతిరేక నినాదాన్ని ఎత్తుకున్నారు. ఈ మేరకు బీజేపీ యేతర ప్రభుత్వాల సీఎంలతో మంతనాలు జరిపినా పెద్దగా ఫలితం కానలేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ లాంటి వారు భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచేలా యూ టర్న్ తీసుకున్నారు. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా బిజెపికి కలసి వచ్చే అంశం. ఇప్పటికీ ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో కాంగ్రెస్ కూటమి నేతలు ఉన్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని చర్చించాలి. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయవిధానాల ద్వారానే సాధ్యం.

(మొదటి పేజీ తరువాయి)

# ముగిసిన తొలి విడత పోలింగ్

మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉన్న పోలింగ్ బూత్ కు చేరుకున్న ఆయన ఓటు వేసి.. మీడియాతో మాట్లాడారు. "ఓటు వేయడం మన విధి, హక్కు కూడా. ఓటింగ్ ద్వారా వచ్చే ఐదేళ్లపాటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాం అందుకే అందరూ ఓటు వేయాలి. ఈరోజు నేను చేసిన మొదటి పని ఓటు వేయడమే" అని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన తర్వాత చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న తొలివిడత లోక్ సభ ఎన్నికలలో సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకుని.. ఓటు అనే అస్త్రంతో మీ నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. పళనిస్వామి సేలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే తమిళనాడు మాజీ సీఎం రామాంతపురంలో ఓటు వేయగా.. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, శివకార్తికేయన్ చెన్నైలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం శివగంగలో, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఉత్తుపట్టిలో, మాజీ గవర్నర్ తమిళిసై సాలిగ్రామంలో, నటుడు అజిత్ కుమార్, ధనుష్, ప్రభు గణేశన్ చెన్నైలో ఓటేశారు. రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ జయపురలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ కోయంబత్తూరులో, బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హరిద్వార్ లో ఓటేశారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది.

## గత ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇద్దరు యువరాజుల జంట సంచరిస్తోందని, తమ సినిమా షూటింగ్ జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఈరోజు తొలి విడత పోలింగ్ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద వేడుకకు ఇది పెద్ద రోజు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఓటర్లందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాను.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# నేత కార్మికులకు ఊరట

**రూ.50 కోట్ల బకాయిలు విడుదలకు ప్రభుత్వం ఆదేశం**

**అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్:** నేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్ లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత తొందరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి.సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని చెప్పారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు, సైజింగ్‌కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపునకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

## ఎన్నికల ప్రచారం కోసం కెసిఆర్ బస్సుయాత్ర

కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు.కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

# త్వరలోనే రుణమాఫీ చేస్తాం

పెడతామన్నారు. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ఢోకా లేదన్నారు. %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ పై భట్టి మాట్లాడుతూ.. తన లాంటి వాళ్ళు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తన లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. %బూఎష% ని పదేళ్ళలో అసలు పట్టించుకోలేదు.. డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చిందని తెలిపారు. ఆర్డినెన్స్ ఇచ్చి భూములు ఇచ్చేసిందన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలి అంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్ళు.. కాని అప్పటికే ఖజానా %-% 3960కోట్లు ఉందని తెలిపారు. రూ. 7 వేళా కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి ? అని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించామన్నారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు నేను సిద్ధమన్నారు. మార్చి నుండి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్..మే లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అని తెలిపారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్ఞ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25 ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు. ఏడాది కూడా ఉండదు అంటాడు ఒకాయన.. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తపస్సు చేసినా ఢోకా లేదన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు.

# దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

ఏకమైపోయాయి. మరికొన్ని కోతకు గురయ్యాయి. భారీ నీటి ప్రవాహానికి కార్లు, బైకులు, వస్తువులు కొట్టుకుపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. ఓ వైపు అధికారులు.. సహాయ బృందాలు పని చేస్తున్నా.. వర్షపు నీరు ఇంకా రోడ్లు, ఇళ్ల మధ్య నిలిచిపోయి ఉన్నాయి. దీంతో ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా వీడియోలు పెడుతున్నారు. అంటే వర్షం ఎంతగా కురిసిందో దీని బట్టి చెప్పొచ్చు.ఏప్రిల్ 15 సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. మొదట చినుకులతో నెమ్మదిగా ప్రారంభమై.. అనంతరం ఒక్కసారిగా తీవ్ర ప్రభావం చూపించింది. విపరీతంగా వర్షం కురిసింది. 1949 తర్వాత అంతటి వర్షం కురవడం మళ్లీ ఇదే కావడం విశేషం. ఇక వర్షపునీరు అపార్ట్‌మెంట్ల కింద నిలిచిపోవడంతో కార్లు వెళ్లే పరిస్థితులు లేవు. దీంతో ఉద్యోగులంతా ఇళ్లకే పరిమితమైపోయారు. మరోవైపు వర్షపునీరు బయటకు పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి.ఇక భారీ వర్షానికి దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వర్షపునీటితో నిండిపోయింది. దీంతో ఆయా దేశాలకు చెందిన విమాన సర్వీస్‌లన్నీ నిలిచిపోయాయి.

# తెలంగానలో భారీగా నామినేషన్లు

రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నిజామాబాద్ భాజపా అభ్యర్థి అర్వింద్ మీడియాతో మాట్లాడారు.

# నిప్పుల కొలిమిలా రాష్ట్రం

**- మండుటెండలతో జనం బెంబేలు - అక్కడక్కడా జల్లులు కురిసినా తగ్గని వేడిమి**




**హైదరాబాద్,ఏప్రిల్19:** తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 – 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷–డంల్గ÷ంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దూగొండి, చెన్నారావుపేట, సిద్ధిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

**- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం - కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు - మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం - తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం - కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్**

**మహబూబాబాద్,ఏప్రిల్19:** ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు.ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది.




తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస–భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపూర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపూర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్‌ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

# జే..గన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే

**- ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమే - కేంద్రం అండతో ఎపిని అభివృద్ధి చేద్దాం**

**- రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేసిన జగన్ కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు విమర్శలు**

**కర్నూలు,ఏప్రిల్19:** ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఎపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని జగన్..రూ.13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక



హోదా తెస్తామన్నారు.. తెచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే.. స్థానిక సంస్థలకు ప్రాధాన్యమిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా? విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత? దాదుచుకున్నది ఎంత? రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్. ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉందా?

# చేనేత కార్మికులకు అండ

**బకాయిల కింద 50 కోట్లు విడుదల**

**హైదరాబాద్,ఏప్రిల్19:** చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత త్వరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని సూచించారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభయాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు మరియు సైజింగ్‌కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపులకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

# ఎన్నికల ప్రచారం కోసం కెసిఆర్ బస్సుయాత్ర

**22నుంచి మే 10 వరకు రాష్ట్రంలో ప్రచారం**

**ఇసికి నివేదించిన బిఆర్ఎస్ ప్రతినిధి**

**హైదరాబాద్,ఏప్రిల్19:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు.యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు.కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

# ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యం..

**సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**అమరావతి,ఏప్రిల్19:** ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యం కావాలంటూ పిలుపునిచ్చారు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీపీఐ, కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థిగా ఈ రోజు కోటేశ్వరరావు నామేషన్ దాఖలు చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్టంలో.. దేశంలో అతి కీలక మైన ఎన్నికలు జరుగుతున్నాయి .. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి డబ్బు సంచులు పట్టుకొని కొంతమంది వ్యాపారస్తులు వచ్చారని ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు.. ఇక, బీజేపీ–టీడీపీ–జనసేన కూటమి అభ్యర్థి సుజనా చౌదరి కొండలు ఎక్కలేడంటూ సెటైర్లు వేసిన ఆయన.. ఈ ప్రాంత ప్రజలతో పరిచయాలు లేని వ్యక్తి సుజనా చౌదరి.. ఈ ఎన్నికల్లో సామాన్యుడైన కోటేశ్వరరావుని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. గతంలో కార్పొరేటర్ గా చేసినా అనుభవం కలిగిన వ్యక్తి కోటేశ్వరరావు.. అసెంబ్లీకి పంపిస్తే.. ఈ నియోజకవర్గానికి మంచి జరుగుతుందన్నారు. ఇక, దేశంలో ఉన్న ధనవంతులందరూ అసెంబ్లీలోనే ఉన్నారని.. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యంగా ఉండాలని.. అందుకు ఇండియా కూటమిలోని ప్రతీ ఒక్కరు తమ శక్తి మేర పనిచేయాలని పిలుపునిచ్చారు సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ. కాగా, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పొత్తుల్లో భాగంగా పనిచేస్తున్న సీపీఎం, సీపీఐ.. ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తోన్న విషయం విదితమే.

# వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే

**జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వం**

**ఎటు చూసినా మద్యం, మట్టి , ఇసుక మాఫియా**

**ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**అమరావతి,ఏప్రిల్19:** వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. రాష్ట్ర మంతా వైసీపీ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు. ఎటు చూసినా మద్యం మాఫియా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతున్నాయని ధ్వజమెత్తారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. ఐదేళ్లలో ప్రాజెక్టుకు సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మండిపడ్డారు. 2008లో వైఎస్ఆర్ శిలాఫలకం వేస్తే.. అదే ప్రాజెక్టుకు జగన్ మరో శిలాఫలకం వేశారు తప్పా.. ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. అందుకే జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వమని అన్నారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి చేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు అందేదని తెలిపారు. రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కడతామని చెప్పి జగన్ మాట తప్పారని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి పేరు చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతును వైఎస్ఆర్ రాజును చేస్తే.. వైసీపీ హయాంలో రైతులు అప్పుల పాలయ్యారని మండిపడ్డారు. మూరు?లకు ఓటు వేయొద్దన్న ఆమె వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టేనన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు షర్మిల. వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆలూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై తీవ్ర విమర్శలు చేశారు.జయరాంకు అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.

# తిరుమలలో కార్చిచ్చు..

**భారీగా ఎగసిపడుతున్న మంటలు.. !**

**అమరావతి,ఏప్రిల్19:** పముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తిరుమల నుంచి పాప వినాశనం మార్గంలో పార్వేటి మండపానికి కూతవేటు దూరంలోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చు రేగింది. దీంతో మంటలు భారీ ఎత్తున ఎగిసి పడ్డాయి. వెంటనే గుర్తించిన టీటీడీ ఫారెస్ట్ , వైల్డ్ లైఫ్ అధికారులు అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

## సీఎం సభను
# సక్సెస్ చేయాలి

- మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- నేడు కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ కు సీఎం రేవంత్ రెడ్డి హాజరు
- కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ
- మెదక్ లో బీఆర్ఎస్ కు థర్డ్ ప్లేస్ : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- సీఎం సభ, హెలిప్యాడ్ స్థలం పరిశీలన, మీడియా సమావేశం



**మెదక్ :**

మెదక్ లో శనివారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటింగ్ ను సక్సెస్ చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. స్థానికంగా ఉన్న సీఎస్ఐ గ్రౌండ్ లో సీఎం రాక కోసం హెలీ ప్యాడ్ స్థలం, రామదాస్ చౌరస్తాలో జరిగే మీటింగ్ ఏర్పాట్లను ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల పనులపై ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్, మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు హనుమంతరావు ఆధ్వర్యంలో సీఎం రాక కోసం ఏర్పాట్ల బాధ్యత చూస్తున్నారని తెలిపారు. రాందాస్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ ఉంటుందని చెప్పారు. బహిరంగ సభకు జన సమీకరణ కోసం ఇప్పటికే మెదక్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గాలలోని ముఖ్య నేతలు, నాయకులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పని చేస్తున్నామన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ మెదక్ గడ్డపై ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించేందుకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, రాజ్యసభ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మిషన్-15 ఆపరేషన్ గా ముందుకెళ్లాలని ఇదివరకే సూచించారని తెలిపారు. అందులో మెదక్ అభ్యర్థి గెలుపు కూడా ఒకటన్నారు. నేటి సీఎం సభ నీలం మధు గెలుపుపై ప్రభావం చూపనుందన్నారు. సీఎం సభ విజయంతానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నేతలు, నాయకులపై ఉందన్నారు. నామినేషన్ కార్యక్రమం తో పాటు ముఖ్యమంత్రి సభను సక్సెస్ చేయాలని కోరారు.

### మెదక్ లో బీఆర్ఎస్ కు థర్డ్ ప్లేస్

**- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని, మెదక్ సెగ్మెంట్ లో కూడా ఆ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రావడం ఎంపీ అభ్యర్థి మధు విజయానికి సంకేతమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, వివిధ నియోజకవర్గాల మండలాల కాంగ్రెస్ నేతలు, నాయకులు, పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను
# పకడ్బందీగా లెక్కించాలి

- సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ లను గుర్తించాలి
- అక్రమంగా తరలిస్తున్న మద్యం, డబ్బును సీజ్ చేయాలి
- ఎన్నికల ర్యాలీలు, సభలను వీడియో తీసి, అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలి
- మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ
- సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ఎక్సైజ్, ఇన్కామ్ టాక్స్, ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండించర్ అబ్జర్వర్ల తో సమావేశం







**మెదక్ :**

లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పకడ్బందీగా లెక్కించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ లో ఎక్సైజ్, ఇన్ కమ్ ట్యాక్స్, ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండించర్ అబ్జర్వర్ల తో మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ సమావేశం నిర్వహించారు. స్టాటిక్ సర్వేలెన్సు, ఎస్ఎస్టీ తదితర నిఘా బృందాల ద్వారా సీజ్ చేసిన అక్రమ నగదు, లిక్కర్ రవాణా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అసిస్టెంట్ ఎక్స్పెండించర్ అబ్జర్వర్ ఎస్ఎస్ టీ, ఎఫ్ఎస్ టీ బృందాల పనితీరును పర్యవేక్షించాలన్నారు. వీడియో సర్వేలను టీం ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఎన్నికల ర్యాలీలు, సభలు, సమావేశాల సందర్భంగా ఉపయోగించిన వస్తువులను ఎలక్షన్ కమిషన్ రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలన్నారు. ఎక్స్పెండించర్ షాడో రిజిస్టర్ అమలు చేయాలన్నారు. మీడియా సెంటర్, ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్ పరిశీలించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ లను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా సీ - విజిల్, 1950 కాల్ సెంటర్, ఎఫ్ఎస్టీ వెహికిల్, జీపీఎస్ మానిటరింగ్ సిస్టం లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తి, అసిస్టెంట్ ఎక్స్పెండించర్ అబ్జర్వర్లు, డీపీఆర్వో రవికుమార్, సమాచార శాఖ డీఈ తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో కాంగ్రెస్ జెండా
# ఎగురేద్దాం

- కరీంనగర్ కు బీఆర్ఎస్, బీజేపీ చేసింది శూన్యం
- ఆ రెండు పార్టీలకు ఓటు వేసి వృథా చేయద్దు
- ప్రతి పోలింగ్ బూత్ లో కాంగ్రెస్ మెజారిటీ సాధించాలి
- హుస్నాబాద్ గౌరవం పెరిగేలా పని చేస్తా
- అభ్యర్థి ఎంపికను అధిష్టానం చూసుకుంటుంది
- త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం





**హుస్నాబాద్ :**

పార్లమెంట్ ఎన్నికల్లో సమన్వయం తో పని చేసి కరీంనగర్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం హుస్నాబాద్ లో కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, అందుకు అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికల కోసం ఇప్పటికే మానకొండూరు, హుజురాబాద్ నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. హుస్నాబాద్ లో 304 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, అన్ని పోలింగ్ బూత్ లలో కాంగ్రెస్ కు మెజారిటీ రావాలని సూచించారు. గత ఎన్నికల్లో 260 పోలింగ్ బూత్ లలో మెజారిటీ వచ్చిందని, ఈ ఎన్నికల్లో 304 పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకుందామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కి గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. ఎన్నికల తరువాత నియోజకవర్గానికి రూ.3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుందామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని హామీనిచ్చారు. కరీంనగర్ కు బీఆర్ఎస్, బీజేపీ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. హుస్నాబాద్ గౌరవం పెరిగేలా పని చేస్తానన్నారు. తాను ఎక్కడ ఉన్నా నా ధ్యాసంతా హుస్నాబాద్ పైనే ఉంటుందన్నారు. అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని, అభ్యర్థి ఎవరైనా ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటే కూడా హుస్నాబాద్ లో మెజారిటీ ఇవ్వాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ లకి ఓటు వేసి మీ ఓటును వృథా చేసుకివద్దన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డీసీవ్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, ఆరేపల్లె మోహన్, వెలిచాల రాజేందర్, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రధాని పిలుపు మేరకే
# జైల్లోనే కేజ్రీవాల్ హత్యకు కుట్ర

### ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు





**న్యూఢిల్లీ,ఏప్రిల్19:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై కొనసాగుతున్న వివాదం మధ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌ను హతమార్చేందుకు ప్రధాని సూచన మేరకు తీహార్ జైలులో కుట్ర జరుగుతోందని ఆ పార్టీ ఆరోపించింది. అరవింద్ కేజ్రీవాల్ మూడు దశాబ్దాలుగా మధుమేహ వ్యాధిగ్రస్తుడని, ఆయనకు ఇన్సులిన్ చాలా ముఖ్యమన్నారు. అయితే ఆయనకు ఇన్సులిన్ ఇవ్వడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో అన్నారు. దీనిపై ఎన్నికల సంఘానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేసి సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తామన్నారు.అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర కుట్ర జరుగుతోందని సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో అన్నారు. నా ప్రకటనపై చాలా మంది అభ్యంతరం వ్యక్తం చేశారు, కానీ నాకు తెలిసినంతవరకు బీజేపీ అతడిని చంపే స్థాయికి వెళ్లవచ్చు. అరవింద్ కేజ్రీవాల్‌పై లోతైన కుట్ర జరుగుతోందని, జైలులో ఆయనకు ఏమైనా జరగవచ్చని అరవింద్ కేజ్రీవాల్ కుటుంబం పట్ల పూర్తి బాధ్యతతో, ఆందోళనతో చెబుతున్నానని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను జైల్లో టెర్రరిస్టులా చూస్తున్నారని, ఆయన కుటుంబాన్ని పంజాబ్ ముఖ్యమంత్రికి ఎలా పరిచయం చేశారో చూడండి అని సంజయ్ సింగ్ అన్నారు.ఇదొక్కటే కాదు, మీడియాలో తప్పుడు వార్తలను ప్రచారం చేసేందుకు ఇడి, జైలు అధికారులు కుట్ర పన్నారని సంజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలులో ఉన్న ఏ వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని ఇలా ప్రచారం చేయకూడదు. అరవింద్ కేజ్రీవాల్ గత 30 ఏళ్లుగా మధుమేహ వ్యాధిగ్రస్తుడని, ఇన్సులిన్ తనకు చాలా ముఖ్యమని, ఇది ప్రాణాలను రక్షించే ఔషధమని, సమయానికి అందుబాటులో లేకుంటే రోగి చనిపోవచ్చునని సంజయ్ సింగ్ అన్నారు. కానీ ప్రధాని సూచనల మేరకు అరవింద్ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి జీవితంతో ఆటలాడుకుంటున్నారు.ఎయిమ్స్‌లో భయంకరమైన నేరస్థులకు కూడా చికిత్స అందిస్తున్నారని, అరవింద్ కేజ్రీవాల్ డైట్ గురించి ఇడి అధికారులు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని సంజయ్ సింగ్ అన్నారు. కుట్ర, ఈడీ, జైలు, ఎల్‌జీ ఆఫీసులో పాల్గొన్న వారందరిపై ఎన్నికలతోపాటు సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తాం. అరవింద్ కేజ్రీవాల్‌కు షుగర్ ఎక్కువగా ఉన్నా ఇన్సులిన్ ఇవ్వలేదని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు అరవింద్ కేజ్రీవాల్ జీవితంతో ఆడుకునేందుకు తీవ్ర కుట్ర జరుగుతోందని సంజయ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ కోసం అహోరాత్రులు శ్రమించిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈరోజు జైలులో ఉన్నారని, అతనిపై తీవ్ర కుట్ర జరుగుతోందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తాను. మీరు ఓటు ద్వారా దీనికి సమాధానం చెప్పండని ప్రజలకు సూచించారు.ఢిల్లీలోని ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్‌ను అరెస్టు చేశారన్న వార్తలపై ఎంపీ సంజయ్‌సింగ్ మాట్లాడుతూ.. నిన్న మా నేత ఒకరు అరెస్టు కాకముందే ఆ వార్త ప్రచారంలోకి వచ్చింది.

మీపై కూడా బాధ్యత ఉందని, ముందుగా వార్తలను పరిశీలించి తర్వాత అమలు చేయాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అమానతుల్లా ఖాన్‌పై ఈడీ కేసు నిరాధారమని ఆయన అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ అనారోగ్యంపై హేళన చేస్తున్నారు. జెపి నడ్డా జీ.. నాకు కూడా మధుమేహం ఉంది. ఇది చాలా పెద్ద సమస్య, దీనిని ఎగతాళి చేయకూడదు.. దేశం మొత్తం మిమ్మల్ని చూస్తోందని సంజయ్ అన్నారు.

# నాకు ఆర్సీబీ తరపున ఆడాలని ఉంది


ఐపీఎల్ 2024లో లక్నో సూపర్ జెయింట్ కెప్టెన్ కేఎల్ రాహుల్

సంచలన వ్యాఖ్యలు చేశారు. రవీచంద్రన్ అశ్వీన్ కు సంబంధించిన యూట్యూబ్ ఛానల్ లో క్రికెట్‌కు సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా %=జదీ% టీమ్ గురించి, అలాగే, హెూం గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో ఆడటం గురించి ఆసక్తిర విషయాలను తెలిపారు. కర్ణాటకకు చెందిన ఆటగాడిని కావడంతో ఆర్‌సీబీ తరఫున ఆడాలనే కోరిక ఉంది అని తన అభిప్రాయాన్ని కేఎల్ రాహుల్ వ్యక్తం చేశాడు. అయితే, ఐపీఎల్ లోకి 2022లో కొత్తగా వచ్చిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్య బాధ్యతలను కేఎల్ రాహుల్ నిర్వహిస్తున్నారు. టీమ్ ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన తొలి ఏడాదే ప్లేఆఫ్స్ కు జట్టును చేర్చి.. తనలోని కెప్టెన్సీగా సత్తా చాటాడు. అయితే, దీనికి ముందు అతను పంజాబ్ కింగ్స్‌కు సారథిగా వ్యవహరించారు. అయితే, 2022లో ఎల్ఎస్‌జీలో కెప్టెన్‌గా చేరాడు. రెండు సీజన్లలో జట్టుకు నాయకత్వం వహించినప్పటికీ.. అతను బహుశా ఈ ఫ్రాంచైజీతో సంతోషంగా లేడు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవలి కేఎల్ రాహుల్ అశ్వీన్ యూట్యూబ్ ఛానల్ లో ప్రకటనతో అర్థం అవుతుంది. ఇక, కేఎల్ రాహుల్ 2013లో ఆర్సీబీ తరఫున అరంగేట్రం చేసాడు.. ఆ తర్వాత అతను 2014, 2015లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కొనసాగాడు. దీని తర్వాత, 2016 సంవత్సరంలో అతను మళ్లీ ట్రేడ్ ద్వారా ఆర్సీబీకి వచ్చాడు. అయితే 2017వ సీజన్ లో గాయం కారణంగా దూరమయ్యాడు. దీంతో 2018లో ఆర్సీబీ అతడ్ని వేలంలోకి వదిలేసింది. ఇక, పంజాబ్ కింగ్స్ కేఎల్ ను తమ జట్టులో చేర్చుకుంది. 2018 నుంచి 2021 వరకు పంజాబ్‌కు కెప్టెన్ గా ఉన్నారు.. ఆ తర్వాత 2022 సంవత్సరంలో కొత్త ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ రాహుల్‌ను తమ జట్టుకు కెప్టెన్‌గా చేసింది. అప్పటి నుంచి కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఐపీఎల్ ఆడుతున్నారు. అతను ఇప్పటి వరకు 124 ఐపీఎల్ మ్యాచ్‌లలో 4, 367 పరుగులు చేయగా.. ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి.

# టీమిండియాతో అమెరికాకు ఎంఎస్ ధోని

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత మాజీ ఆటగాడు ఎంఎస్ ధోనీకి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించాడు. వాస్తవానికి, ఎంఎస్ ధోని అభిమానులందరూ ధోని వీలైనంత ఎక్కువగా ఆడాలని కోరుకుంటారు. అదే సమయంలో ఎంఎస్ ధోని %బ%20 ప్రపంచ కప్ 2024 సమయంలో %ఖూూా%లో ఉంటాడని రోహిత్ శర్మ వెల్లడించాడు. జూన్ 1 నుంచి అమెరికా, వెస్టిండీస్‌లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్ ఆడనుంది. టీమిండియా ఎంపిక విషయంలో ఏ ప్లేయర్‌ను ఎంపిక చేస్తారు, ఎవరిని ఎంపిక చేయరు అనే ఊహాగానాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోనీ అద్భుతమైన ప్రదర్శన చేశారని ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రశంసించారు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్‌లో జరిగిన సంభాషణలో గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ.. ఈ ఐపీఎల్‌లో ఇద్దరు యువ వికెట్‌కీపర్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. వారి భవిష్యత్తు చాలా బాగుంటుందని నేను భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ స్పందిస్తూ.. ప్రపంచకప్ సమయంలో ధోనీ అమెరికాలో ఉంటాడని తెలిపాడు.. రోహిత్ మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌పై నాలుగు బంతులు ఆడేందుకు వచ్చిన అతను మ్యాచ్‌లో భారీ ప్రదర్శన చేశాడు. చివరికి, అతని పరుగులే గెలుపు, ఓటమి మధ్య అతిపెద్ద వ్యత్యాసాన్ని సృష్టించాయి. టీ20 వరల్డ్ కప్ కోసం ఎంఎస్‌ని ఒప్పించడం కష్టమే. అయితే, అతను ఖచ్చితంగా టీ20 ప్రపంచకప్ సమయంలో అమెరికాకు వస్తాడు. ఎందుకంటే అతను అక్కడ గోల్ఫ్ ఆడుతున్నాడు అంటూ చెప్పుకొచ్చాడు. ఈ సీజన్‌లో ఎంఎస్ ధోని అద్భుతంగా రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 5 మ్యాచ్‌లు ఆడిన ధోని 236 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో తన పాత స్టైల్‌లోనే సిక్సర్లు కొడుతున్నాడు.

# 3 వికెట్లతో చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా



ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు. బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ %ఖూూా% చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. పంజాబ్ కింగ్స్‌పై ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ముంబై విజయం తర్వాత, అతను తన పేరిట ఒక భారీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2024 33వ మ్యాచ్‌లో ముంబై 9 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఈ సీజన్‌లో ముంబైకి మూడో విజయం. 21 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బుమ్రా ముంబై విజయంలో హీరోగా నిలిచాడు. 32 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టిన గెరాల్డ్ కోయెట్జీ నుంచి అతనికి పూర్తి మద్దతు లభించింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో అతను పర్పుల్ క్యాప్ హెూల్డర్‌గా కూడా మారాడు. పర్పుల్ క్యాప్ రేసులో అతను 7 మ్యాచ్‌ల్లో 13 వికెట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టోర్నీలో అత్యుత్తమ పేసర్ విషయానికి వస్తే తనకు దగ్గరగా ఎవరూ లేరని మరోసారి నిరూపించుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు. బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ %ఖూూా% చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే, ముంబై ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ జట్టు 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. బుమ్రా, కోయెట్జీ అద్భుతాలు చేశారు. వారిద్దరూ అశుతోష్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్‌ను చెడగొట్టారు. అశుతోష్ 28 బంతుల్లో 61 పరుగులు చేసి పంజాబ్‌ను తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. అయితే కోయెట్జీ అతనిని పెవిలియన్ చేర్చి, పంజాబ్ ఆశలకు ముగింపు పలికాడు.

# హార్దిక్ పాండ్యాను పట్టించుకోని ఆకాశ్ మధ్వాల్



ఐపీఎల్-2024లో పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ ఆఖరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపింది. చివరి ఓవర్ వరకు ఇరు జట్ల మధ్య విజయం ఊగిసలాడిన ఆఖరికి ముంబై వైపు మొగ్గు చూపించింది. ఫలితంగా హార్దిక్ సేన ఈ సీజన్‌లో ఎట్టకేలకు మూడో విజయాన్ని నమోదు చేసింది. అయితే, గురువారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. కాగా, చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ(78) సాధించగా.. రోహిత్ శర్మ (36), తిలక్ వర్మ(18 బతుల్లో 34-నాటౌట్) రాణించడంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఇక, లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 14/4 స్కోరుతో తేలికగా మ్యాచ్‌ను ముంబైకి ఇచ్చేస్తుంది అనుకునే సమయంలో పంజాబ్ హీరోలు శశాంక్ సింగ్(25 బంతుల్లో 41), అశుతోశ్ శర్మ(61) రెచ్చిపోవడంతో.. ముంబై జట్టుకి చెమటలు పట్టించారు. ఓ దశలో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పేశారు అనే అనుమానం వచ్చింది. టెయిలెండర్ హర్‌ప్రీత్ బ్రార్(21) పోరాడిన ఫలితం లేకపోయింది. చివర్లో హర్షల్ పటేల్(1 నాటౌట్)తో పాటు కగిసో రబడ క్రీజులో ఉండగా ఆఖరి ఓవర్‌లో పంజాబ్ విజయ 12 పరుగులు కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేసర్ ఆకాశ్ మధ్వాల్ తో బౌలింగ్ వేయించాడు. చావో రేవో తేల్చుకోవాల్సిన స్థితిలో.. తీవ్ర ఒత్తిడి నడుమ ఆకాశ్ మధ్వాల్ ఫీల్డ్ సెట్ చేసే సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకున్నాడు. కానీ, అదే సమయంలో హార్దిక్ పాండ్యా ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నా ఆకాశ్ పెద్దగా పట్టించుకోలేదు.. రోహిత్‌తో చాలా సేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# గ్రోత్ గైడెన్స్ అంచనాలు

# తగ్గింపుతో ఇన్ఫీ షేర్ పతనం




దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రోత్ గైడెన్స్ అంచనాలను కుదించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. ఇన్ఫీ గ్రోత్ గైడెన్స్ అంచనాలు మార్కెట్ వర్గాలకు రుచించక పోవడంతో శుక్రవారం ఇన్ఫీ షేర్ దాదాపు ఒకశాతం నష్టపోయింది. బీఎస్ఈలో ఇన్ఫీ షేర్ అంతర్గత ట్రేడింగ్ లో 2.87 శాతం నష్టపోయినా, ట్రేడింగ్ ముగిసే సమయానికి 0.63 శాతం నష్టంతో రూ.1411.60 వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈలో ఇన్ఫీ షేర్ ఇంట్రాడే ట్రేడింగ్ లో 2.85 శాతం పతనంతో రూ.1,378.75 వరకూ పడిపోయినా చివరకు 0.51 శాతం నష్టంతో రూ.1,411.95 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,655.37 కోట్లు నష్టపోయింది. 2023-24 ఆర్థిక సంవత్సర మార్చి త్రైమాసికం ఫలితాలు ప్రకటించిన ఇన్ఫోసిస్ నికర లాభాల్లో 30 శాతం గ్రోత్ నమోదు చేసింది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రోత్ అంచనాలను 1-3 శాతానికి పరిమితం చేసింది.

**రెండు రోజుల్లో నెస్లే ఎం-క్యాప్ రూ.10,610 కోట్లు లాస్**

నెస్లే ఇండియా షేర్ల పతనం రెండో రోజు శుక్రవారం కూడా కొనసాగింది. గ్లోబల్ ఎఫ్ఎంసీజీ మేజర్ నెస్లే ఇండియా.. తన మిల్క్ ప్రోడక్ట్స్ లో చక్కెర శాతం ఎక్కువగా వాడుతుందని వార్తలు వచ్చాయి. దీంతో గురు, శుక్రవారాల్లో నెస్లే ఇండియా షేర్లు భారీగా పతనం అయ్యాయి. బీఎస్ఈలో శుక్రవారం ఇంట్రాడే ట్రేడింగ్ లో నెస్లే షేర్ 3.53 శాతం నష్టంతో రూ.2,375.75 వరకూ పతనమైనా, ముగింపు సమయానికి 1.04శాతం పతనంతో రూ.2,437.10 వద్ద స్థిర పడింది. ఎన్ఎస్ఈలోనూ 2.13 శాతం పతనంతో రూ.2410కి పడిపోయినా, ముగింపు సమయానికి 1.32 శాతం నష్టంతో రూ.2430 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,610.55 కోట్లు నష్టంతో రూ.2,34,974.74 కోట్ల వద్దకు పడిపోయింది.

# కొత్తగా 8జీబీ ర్యామ్ వేరియంట్ తో

# శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ.. ధరెంతంటే..?!

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్ ను గత మార్చిలో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వచ్చింది. ఫుల్ హెచ్డీం సూపర్ అమోలెడ్ డిస్ ప్లే, వీడియో డిజిటల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వీడీఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ రేర్ ట్రిపుల్ కెమెరా యూనిట్ ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 5.0 ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తుంది.

ఇంతకుముందు రెండు ర్యామ్ వేరియంట్లలో ఆవిష్కరించిన శాంసంగ్.. తాజాగా మరో ర్యామ్ వేరియంట్ లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్ న్యూ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999 పలుకుతుంది. ఇంతకుముందు 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ రూ.12,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.14,999లకు లభిస్తాయి. బ్యాంకు ఆఫర్ లేదా అప్ గ్రేడ్ బోనస్ కింద రూ.1000 రాయితీతో శాంసంగ్ 4జీబీ ర్యామ్ వేరియంట్ రూ.11,999, 6జీబీ ర్యామ్ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ వేరియంట్ రూ.14,999లకు లభిస్తాయి.

ఈ ఫోన్ యాష్ బ్లాక్, గ్రూవీ వయోలెట్, జాజీ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఫ్లిప్ కార్ట్, శాంసంగ్ ఇండియా వెబ్ సైట్ల ద్వారా ఈ ఫోన్ విక్రయిస్తారు. శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.5 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2340 పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటది.

# రెండేండ్లలో దేశంలో ఎయిర్ ట్యాక్సీలు..

## ఆర్చర్ ఏవియేషన్‌తో ఇండిగో జట్టు



రెండేండ్లలో భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికాలోని ఆర్చర్ ఏవియేషన్, దేశీయ విమానయాన సంస్థ ఇండిగో పేరెంట్ సంస్థ ఇంటర్ గ్లోబ్ కలిసి భారత్‌లో 'ఎయిర్ ట్యాక్సీ' సేవలు ప్రారంభించనున్నాయి. ఇందుకోసం గతేడాది ఈ రెండు సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఇందుకు 200 ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ ఎయిర్ క్రాఫ్టులను పంపిణీ చేయనున్నది. 2026 నాటికి ఈ ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఎయిర్ ట్యాక్సీలో పైలట్ తోపాటు నలుగురు ప్రయాణం చేయొచ్చు. హెలికాప్టర్ లాగే పని చేసినా.. అతి తక్కువ శబ్దంతో ప్రయాణిస్తాయి. ఒక్కో ఎయిర్ క్రాఫ్ట్ సుమారు 100 కోట్ల డాలర్లు ఉంటది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లో ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించాలని ఇండిగో భావిస్తున్నది. ఇందుకోసం తొలుత అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చే ఏడాదికి సర్టిఫికెట్ పొందితే, అటుపై డీజీసీఏ సర్టిఫికేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్చర్ ఏవియేషన్ ఫౌండర్ ఆడం గోల్డ్ స్టెయిన్ చెప్పారు. ఉదాహరణకు ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ నుంచి హర్యానాలోని గుర్‌గ్రామ్‌కు మధ్య దూరం 27 కి.మీ. ఈ రూట్ లో కారులో ప్రయాణం చేయాలంటే 90 నిమిషాలు పడుతుంది.. కారు ప్రయాణం కోసం రూ.1500 ఖర్చవుతుంది. ఎయిర్ ట్యాక్సీలో వెళితే ఏడు నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఎయిర్ ట్యాక్సీలో వెళితే రూ.2,000-3000 ఖర్చవుతుందని ఆర్చర్ ఏవియేషన్ తెలిపింది. ఎయిర్ ట్యాక్సీలో ఉన్న ఆరు బ్యాటరీలు 30 నుంచి 40 నిమిషాల్లో పూర్తిగా చార్జింగ్ చేయొచ్చు.

# ఎల్ఐసీలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ.. జీఐసీలో కూడా..?!




ఒకవైపు దేశమంతా సార్వత్రిక ఎన్నికల హడావుడి కొనసాగుతుండగా.. సందిట్లో సడేమియా అన్నట్లు కేంద్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణకు పావులు కదుపుతోంది. ప్రత్యేకించి జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేసన్ ఆఫ్ ఇండియా (జీఐసీ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)ల్లో మైనారిటీ వాటాను విక్రయించాలని తలపోస్తున్నట్లు సమాచారం. సరైన ఇన్వెస్టర్ దొరికిన తర్వాత రెండు సంస్థల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో మైనారిటీ వాటా విక్రయించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. షేర్ల విలువ ఆధారంగా జీఐసీలో 10 శాతం వాటాను కేంద్రం విక్రయిస్తుందని ఓ అధికారి చెప్పారు. జీఐసీలో 10 శాతం వాటా విక్రయం ద్వారా రూ.5700 కోట్ల నిధులు సమీకరించాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. జీఐసీలో వాటాల విక్రయానికి నిర్వహించిన రోడ్ షోల్లో సానుకూల స్పందన వచ్చిందని ఓ ప్రభుత్వాధికారి చెప్పారు. గత ఆరు నెలల్లో జీఐసీ షేర్లు సుమారు 45 శాతం పెరిగాయి. ఇక భారతీయ జీవిత బీమా సంస్థలోనూ వాటాల విక్రయానికి కేంద్రం సిద్ధమైందని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో దేశీయ స్టాక్ మార్కెట్లో ఎల్ఐసీ లిస్టయినప్పటి నుంచి ఏడేండ్లలో పది శాతం, పదేండ్లలో 25 శాతం వాటా విక్రయించాలని కేంద్రం తలపోస్తున్నది.

# పొడవాటి జుట్టు..గడ్డంతో మహేశ్ బాబు

## టీమ్‌తో దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన జక్కన్న



పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పనులను ముగించుకుని ప్రస్తుతం టీమ్ అంతా హైదరాబాద్ వచ్చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మహేష్ బాబుని చూసిన వారంతా.. 'ఏమున్నాడ్రా బాబు' అని, మరీ ముఖ్యంగా మహేష్ బాబు ఫ్యాన్స్ అయితే పండగ చేసుకుంటున్నారు.అంతేకాదు.. మహేష్ బాబు, రాజమౌళి ఈ వీడియోలో పక్కపక్కనే కనిపించడంతో.. త్వరలోనే సినిమాకు సంబంధించిన గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మహేష్ బాబు లుక్ టెస్ట్ నిమిత్తమే.. టీమ్ దుబాయ్ వెళ్లినట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అయ్యాయి. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రెండు మూడు టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతానికైతే ఈ సినిమా ఓపెనింగ్ ఎప్పుడవుతుందా? అని అంతా వేచి చూస్తున్నారు. అతిత్వరలోనే.. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

# శర్వానంద్ మనమే..మూవీ టీజర్ విడుదల




టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ నటులలో శర్వానంద్ ఒకడు. ఫీల్ గుడ్ జానర్ సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఎక్కువగా ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమాలతో అలరించే శర్వా.. చివరగా 'ఒకే ఒక జీవితం' అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక శర్వా ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో మనమే అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ విడుదల చేసింది. ఈ టీజర్ గమనిస్తే.. లండన్ బ్యాక్ డ్రాప్‌లో రానున్నట్లు తెలుస్తుంది. అనుకోకుండా హీరో, హీరోయిన్ లైఫ్ లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనే స్టోరీతో ఈ టీజర్ సాగింది. ఇక టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్ స్టోరీ ను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియాఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే, టీజర్ లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా ఇందులో చూడొచ్చు.క్లీన్ అండ్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ టీజర్ చివరలో హీరోయిన్ కృతి శెట్టి పిల్లాడు ఏడుస్తుండు అంటూ హీరో మీద అరుస్తుంటే..ఇద్దరిలో ఒకరే ఏడవండి అంటూ శర్వా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది.

# హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర

బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు,తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మందిర సినిమా విషయానికి వస్తే..సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తమిళంలో 2022లో రిలీజైన ఓ మై ఘోస్ట్‌కు డబ్ వెర్షన్‌గా మందిర తెలుగులో రిలీజ్ కాబోతున్నట్లు సమాచారం. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియన్స్ నుంచి డిజాస్టర్ టాక్ మూటగట్టుకున్నది. మొదట పోర్న్‌స్టార్‌గా కెరియర్‌ను స్టార్ట్ చేసిన సన్నీలియోన్..నటిగా బాలీవుడ్‌లో జిస్మ్ 2మూవీతో అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకుంది. నటిగా, హాట్ స్టార్ గా ఎంతో మంది ఫ్యాన్స్ ను తన చుట్టూ ముడేసుకున్న సన్నీ లియోన్..ప్రస్తుతం సౌత్ సినిమాల్లో కూడా ఫుల్ బిజీ అయిపోయే రోజులు వస్తున్నాయి.





# హార్రర్ కామెడీ జోనర్‌లో బాక్

పాపులర్ కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయదర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అరణ్మనై 4 హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదల కానుంది. కాగా మేకర్స్ ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ఇప్పటికే ప్రకటించినా..విడుదల వాయిదా పడింది. ఈ మూవీ మే 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ షేర్ చేశారు. నయా లుక్‌లో చిరునవ్వుతో తమన్నా, షాకింగ్ లుక్‌లో రాశీఖన్నా, సుందర్ కనిపిస్తున్నారు. అరణ్మనై ఫ్రాంచైజీలో వస్తోన్న ఈ మూవీలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఇటీవలే సుందర్ సీ, రాశీఖన్నా, తమన్నా, వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి పాత్రలతో డిజైన్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమన్నా శివాని లుక్‌లో.. సంప్రదాయ చీరకట్టులో చేతిలో హారతి పట్టుకొని కనిపిస్తోంది. సుందర్ సి అరణ్మనై 4లో శివశంకర్‌గా కనిపించబోతున్నాడు. బాక్ స్పైన్ ఛిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆద్యంతం సినిమా సాగనున్నట్టు ఇప్పటివరకు లాంఛ్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి. ఈ మూవీలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ గణెళిశ్, కోవై సరళ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హిప్ హాప్ తమిళా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే లాంఛ్ చేసిన అరణ్మనై 4 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో.. తల్లి తన కుమారుడు, కూతురును ఓ ఇంట్లోకి తీసుకెళు_న్న లుక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# హ్యాపీడేస్..లీడర్ సీక్వెల్స్‌పై దృష్టి

## కథాపరంగా కుదరితే ఆలోచిస్తా: శేఖర్ కమ్ముల



ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే కథలను తెరకెక్కించడంలో ముందుండే దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన హిట్ సినిమాల్లో 'హ్యాపీడేస్' ఒకటి. 2007 అక్టోబరులో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 19న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శేఖర్ మీడియాతో ముచ్చటించారు. 'హ్యాపీడేస్', 'లీడర్' సీక్వెల్స్‌పై స్పందించారు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న 'కుబేర' కబుర్లు చెప్పారు. ఎన్నిసార్లు చూసినా 'హ్యాపీడేస్' బోర్ కొట్టదు. ఎప్పుడూ తాజాగానే ఉంటుంది. దానికి సీక్వెల్ చేయాలని నాకూ అనిపించింది. కానీ, కథ కుదర్లేదు. 'లీడర్'కు కొనసాగింపు చిత్రం తెరకెక్కించాలనే ఆలోచన ఉంది. ఒకవేళ చేస్తే మళ్లీ రానాతోనే చేస్తా. సమయం పడుతుంది. ఆ సినిమాలో రూ. లక్ష కోట్ల అవినీతి గురించి చర్చిస్తే కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత దిగజారింది. సీక్వెల్‌ను రానాతోనే చేయాలి. కొత్తవారితో ప్రయత్నిస్తే దెబ్బతింటాం అని పేర్కొన్నారు. ధనుష్, నాగార్జునతో తెరకెక్కిస్తున్న 'కుబేర' పెద్ద సినిమా. నేను రాసుకున్న కథ, అందులోని పాత్రలకు వీరు సెట్ అవుతారనే ఎంపిక చేశా. కాపీ కథలను నేను తెరకెక్కించను. ఓ కథాలోచన రావడం, అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. నేను కథ సిద్ధంగా చేసుకోవడంలో నెమ్మదిగా వ్యవహరించినా. మేకింగ్ పరంగా మాత్రం ఫాస్ట్‌గా ఉంటా' అని తెలిపారు.

# ముళ్లపూడి డైరెక్షన్‌లో విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో విశ్వక్ సేన్ 10లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.



# కొత్త జంటతో సినిమా షురూ

నూతనతారలు టోని కిక్, సునీత మారస్యార్ జంటగా ఓ చిత్రం హైదరాబాద్‌లో లాంచనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి కథారచయిత చిన్నికృష్ణ క్లాప్ కొట్టగా, ఏఐ ఫ్లెక్స్ ప్రదీప్‌కుమార్ కెమెరా స్విచాన్ చేశారు. రచయిత వెలిగొండ శ్రీనివాస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిథులందరూ చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు.చిత్ర నిర్మాత గిరీశ్‌కుమార్ మాట్లాడుతూ 'మా ఏ3 లేబుల్స్ బ్యానర్‌లో ఇదే తొలి సినిమా. ఇక ముందు కూడా మంచి సినిమాలే చేస్తాం' అని నమ్మకం వ్యక్తం చేశారు. చిత్ర దర్శకుడు బుల్లెట్ బండి లక్ష్మణ్ మాట్లాడుతూ 'దర్శకుడ్ని కావడం నా కల. నా కలను గుర్తించి అవకాశం ఇచ్చిన నిర్మాతకు కృతజ్ఞతలు. ఇన్నాళ్లూ నాలుగు నిమిషాల పాటలో కథను చెప్పేవాడ్ని. ఇప్పుడు రెండు గంటల సినిమాతో చెప్పబోతున్నా. నన్ను యూట్యూబ్‌లో ఆదరించినట్టే, దర్శకుడిగా కూడా ఆదరిస్తారని నమక్మకంతో ఉన్నాను' అన్నారు. ఇంకా చిత్ర యూనిట్‌సభ్యులందరూ మాట్లాడారు.



# లచ్చిమక్క పెళ్లి సందడి

రాకేష్ వర్రె హీరోగా విరించి వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జితేందర్ రెడ్డి'. ముదుగంటి క్రియేషన్స్ పతాకంపై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది. 1980కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి 'లచ్చిమక్క' అనే పెళ్లిపాటను విడుదల చేశారు. గోపీసుందర్ స్వరపరచిన ఈ పాటను రాంబాబు గోసాల రచించారు.



# మధ్యతరగతి తండ్రి కథ



రాజారవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడు. ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. మే నెలలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రం టీజర్‌ని శుక్రవారం విడుదల చేశారు. హీరో శ్రీవిష్ణు టీజర్‌ని విడుదల చేసి చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు.ఇది పక్కా కుటుంబకథాచిత్రమని టీజర్ చెప్పకనే చెబుతున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'ఓ మధ్య తరగతి తండ్రి కథ ఇది. భార్య, ఇద్దరు కొడుకులు, కూతురుతో సంసారాన్ని పరువుగా నెట్టుకొస్తున్న అతనికి తన బిడ్డలవల్లే ఇబ్బందులు ఎదురవుతాయి. సమాజం తనని నిలదీసే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. అప్పుడు ఆ తండ్రి ఏం చేశాడు?.. కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు? అనే ప్రశ్నలకు సమాధానం ఈ సినిమా.మధ్య తరగతి ఎమోషన్సే ఈ సినిమాకు ప్రధానబలం' అని చెప్పారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల, కాదంబరి కిరణ్, మాణిక్‌రెడ్డి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ్ స్వయంభు, సంగీతం: ఎం.ఎ.బెనెజర్ పాల్.

# ఇద్దరిలో ఎవరి పంతం నెగ్గింది?



ఎన్నికలను ప్రెస్టేజియస్‌గా తీసుకున్న ఓ రాజకీయనాయకుడు. ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు పంచకుండా అడ్డుకుంటానని పంతం పట్టిన ఓ పోలీస్ అధికారి. ఎన్నికలకు పాతికరోజులే సమయం ఉంది. తక్కువ సమయంలో వందకోట్ల డబ్బుని, రెండు లక్షలమంది ఓటర్లకు, ఓటుకు 5000 చొప్పున పంచడం రాజకీయనాయకుడి టార్గెట్. మరి ఆ టార్గెట్‌ని రీచ్ అయ్యాడా? పోలీస్ అధికారి పంతం ఏమైంది? ఈ ప్రశ్నలకు సమాధానంగా తెరకెక్కుతున్న రాజకీయ వ్యంగ్యం చిత్రం 'లక్ష్మీకటాక్షం'.సాయికుమార్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో వినయ్, అరుణ్, దీప్తి వర్మ కీలక పాత్రధారులు. సూర్య దర్శకుడు. యు.శ్రీనివాసులరెడ్డి, బి.నాగేశ్వరరెడ్డి, వహీద్ షేక్, కె.పురుషోత్తంరెడ్డి నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ని విడుదల చేశారు. కథానుగుణంగా ఈ ట్రైలర్‌లో ఎన్నికల వేడిని చూపించారు.ప్రస్తుతం తెలుగురాష్ట్రాల్లో జరుగనున్న ఎన్నికల తేదీనే ఈ ట్రైలర్‌లోనూ చూపిస్తూ, పాతికేళ్ల కెరీర్ నిలబెట్టుకోవాలని తపించే రాజకీయవేత్తగా సాయికుమార్ కనిపించారు. ఈ ట్రైలర్‌లో కొన్ని ఫాంటసీ ఎలిమెంట్స్ కూడా ఉండటం గమనార్హం.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com